**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**విజయవాడ,**
**తేదీ : 20 ఏప్రిల్, 2017.**

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

**ప్రచురణార్థం:** ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాను. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**ఆర్యా!**

**విషయం : కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేస్తామని చెప్పిన హామీని నిలబెట్టుకోవాలని కోరుతూ...**

గతంలో మీరు అధికారంలోకి వస్తే కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చి ఉన్నారు. కానీ ఇప్పుడు ఆ హామీకి భిన్నంగా కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేయలేమని చెప్పడం వారిని మోసగించడమే. వారికి పెంచిన జీతాలను కూడా 10వ పిఆర్‌సి ప్రకటించిన బేసిక్ కంటే ఇంకా తక్కువగానే వున్న విషయం గమనించదగినది. ఆ మేరకు చూసినా కాంట్రాక్టు కార్మికుల వేతనాలను 104 % పెంచాలి. కానీ రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికులకు వేతనాలను 50% పెంచి సరిపెట్టడమంటే వారికిచ్చినమాట తప్పడమే. వివిధ శాఖల క్రింద కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న వేలాదిమంది కార్మికులు వారి ఉద్యోగాలు రెగ్యులరైజ్ అవుతాయని ఆశతో ఎదురుచూస్తున్నారు. ఎన్నికల సమయంలో మీరిచ్చిన హామీని నిలబెట్టుకొని వారందరినీ రెగ్యులరైజ్ చేసి, 10వ పిఆర్‌సి నిబంధనలను వర్తింపచేయాలని కోరుతున్నాను.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి